తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
22 జూన్ 2026
Follow :

# ఏడేళ్ల నిరీక్షణకు తెర



**జోగులాంబ గద్వాల జిల్లా జూన్ 21 (జనం సాక్షి)**

కృష్ణా నది మధ్యలో ఉన్న గుర్రంగడ్డ గ్రామానికి వంతెన (బ్రిడ్జి) నిర్మాణం చాలా కాలంగా నత్తనడకన సాగుతోంది. గతంలో నిధుల కొరత, పరిపాలన సమస్యల వల్ల పనులు ఆగిపోయినప్పటికీ, ఇటీవల బ్రిడ్జి నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది.సంబంధిత అధికారులు త్వరలోనే ఈ దివి గ్రామానికి సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

తెలంగాణ అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. బంగారు తెలంగాణ రూపుదిద్దుకుంటోంది. అది నిజమే కానీ... అంతటా కాదు. ఇప్పటికీ తెలంగాణలో ఎన్నో ఊళ్లు అభివృద్ధికి దూరంగా, నిరాశకు దగ్గరగా ఉన్నాయి. ఎవరో వస్తారు, ఏదో చేస్తారనే ఎదురుచూపులే తప్ప... అభివృద్ధి అందని ద్రాక్ష అవుతోంది. గద్వాల జిల్లా... గద్వాల మండలం... కృష్ణా నది మధ్యలో... 2500 ఎకరాల విస్తీర్ణంలో గుర్రంగడ్డ అనే ఊరు ఉంది. ఆ గ్రామంలో 850 మంది నివసిస్తుంటారు. 44వ నేషనల్ హైవే దగ్గర్లో ఉన్న ఈ గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే పుట్టిలో నదిని దాటాల్సిందే. పిల్లలు స్కూల్‌కి వెళ్లాలన్నా నదీ సాహసం చెయ్యాల్సిందే. గుర్రంగడ్డ వంతెన (బ్రిడ్జి) నిర్మాణ పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి, ఇది 2026 నాటికి పూర్తి కావచ్చని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.కృష్ణా నది మధ్యలో ఉండే ఈ దివి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించేందుకు 2018లోనే రూ.12 కోట్ల అంచనాతో ఈ పనులు ప్రారంభమయ్యాయి. అయితే, గత ఏడేళ్లుగా పాత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు నత్తనడకన సాగాయి.పనుల్లో తీవ్ర ఆలస్యం జరగడంతో

- కాంట్రాక్టర్ మార్పుతో వేగం పుంజుకున్న గుర్రంగడ్డ వంతెన పనులు
- వచ్చే ఏడాదికల్లా పూర్తి

ప్రభుత్వం మునుపటి సంస్థను తొలగించి, 60-సీ (60జ) నిబంధన కింద 'శ్రీనివాస ఇన్ ఫ్రా డెవలప్మెంట్' సంస్థకు పనులను అప్పగించింది.బ్రిడ్జి నిర్మాణానికి మొత్తం 34 పిల్లర్లు అవసరం కాగా, ఇప్పటికే 26 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. మిగిలిన పనులను కూడా వేగవంతం చేశారు.జూరాల ప్రాజెక్ట్ అధికారులు ఈ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. రాబోయే కొద్ది నెలల్లోనే పనులన్నీ పూర్తి చేసి గ్రామస్థులకు సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి తెస్తామని జూరాల ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.ఈ వంతెన పూర్తయితే గుర్రంగడ్డ గ్రామ ప్రజలకు వరదలు వచ్చినప్పుడు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే ఇబ్బందులు శాశ్వతంగా తొలిగిపోతాయి.



**44వ నేషనల్ హైవే దగ్గర్లో ఉన్న ఈ గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే పుట్టిలో నదిని దాటాల్సిందే. పిల్లలు స్కూల్‌కి వెళ్లాలన్నా నదీ సాహసం చెయ్యాల్సిందే. గుర్రంగడ్డ వంతెన (బ్రిడ్జి) నిర్మాణ పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి.**



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)పై అవగాహన అవసరం

## బూత్ లెవెల్ ఏజెంట్లతో మంత్రి అవగాహన సమావేశం

**సంగారెడ్డి, జూన్ 21 (జనం సాక్షి)** : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై అవగాహన అవసరమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై ఆందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటకూరు మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ ( బి ఎల్ ఏ)లతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టేందుకు కృషి చేయాలని, అర్హులైన ఓటరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా చూడాలని అన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్న మంత్రి గారు, ప్రతి ఓటరులో తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు పనిచేయాలని కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియపై ప్రతి ఏజెంట్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దాని ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆందోల్ నియోజకవర్గానికి చెందిన



కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని జయించే దివ్యౌషధం యోగా

### ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి, జూన్ 21 (జనంసాక్షి) :** యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందించి, భావోద్వేగాలను నియంత్రించే అద్భుతమైన సాధనమని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు ఏకాగ్రత, మానసిక ఉల్లాసం, స్థితప్రజ్ఞత పెరుగుతాయని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా పోలీసు విధులు ఒత్తిడితో కూడుకున్నవని, అలాంటి పరిస్థితుల్లో యోగా మానసిక ప్రశాంతతను కల్పించి విధి నిర్వహణలో మరింత చురుకుదనాన్ని పెంచుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం యోగా మాస్టర్లు ఆదిత్య, శివకుమార్ పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా ఆసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానాభ్యాసం నిర్వహించారు. వారి సేవలను ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆర్ఐలు అశోక్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వింజపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ శ్రీజ-జీవన్ రెడ్డి



**కోహెడ, జూన్ 21 (జనంసాక్షి) :** మండలం వింజపల్లి గ్రామంలోని పెరుకల గడ్డ కాలనీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 30లక్షల రూ. వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ అన్నాడి శ్రీజ-జీవన్ రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ శ్రీజ-జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పెరుకలగడ్డ కాలనీలో రహదారి సమస్యను పరిష్కరించేందుకు ఈ సిసి రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రంగనవేని వెంకటస్వామి, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు అన్నాడి రాజేందర్ రెడ్డి, మోర వైశాలి-రాజమౌళి, గర్రెపల్లి వేణు, కొమ్ముల దీప్తి-సునీల్ రెడ్డి, ద్యాగటి సతీష్, అక్కరవేని సంపత్‌తో పాటు గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



# కేజీబీవీకల్వకుర్తిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### యోగాతో ఆరోగ్యం, ఆనందం,ఆత్మవిశ్వాసం పెరుగుతాయి

### జిల్లా సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి వెంకటయ్య



**కల్వకుర్తి రూరల్, జూన్21 (జనంసాక్షి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం(కేజీబీవీ) కల్వకుర్తిలో ఆదివారం ఘనంగా యోగాదినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, యోగా పట్లకల్పించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమానికి జిల్లా సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో కలిసి వివిధ యోగా సనాలుచేశారు. యోగా సాధనలో పాల్గొన్న విద్యార్థినులను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగాఅనేది భారతదేశంప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అని, యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు మానసిక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తోందని,అలాంటి పరిస్థితుల్లో యోగాఉత్తమ పరిష్కార మార్గమని వెంకటయ్య వివరించారు. ప్రతిరోజూ కొంత సమయం యోగా సాధనకు కేటాయిస్తే ఆరోగ్యకరమైనజీవనశైలిని అలవర్చుకోవచ్చని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం కూడా పెరుగుతుందని సూచించారు.ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులు సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం తదితర యోగాసనాలను ప్రదర్శించి అందరిన ఆకట్టుకున్నారు. యోగాసనాల ప్రదర్శన ద్వారా యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థినుల ఉత్సాహం, క్రమశిక్షణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ర మాదేవి మాట్లాడుతూ విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి యోగా ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన సూచించారు. యోగా ద్వారా శరీరం, మనస్సు సమతుల్యతను సాధించవచ్చని, ప్రతివిద్యార్థిని నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాలసిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగా మన పూర్వీకుల దైనందిన జీవితంలో భాగం



**మహబూబ్ నగర్ అర్బన్, జూన్ 21 (జనంసాక్షి) :** యోగా మన పూర్వీకుల దైనందిన జీవితంలో కీలక భాగమై ఉండగా, నేడు అదే యోగాను ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు అనుసరిస్తున్నాయని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ ఆయూష్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరం లోని పిల్లల మర్రిలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఆయన మహబూబ్ నగర్ ఎంపిడికె అరుణ కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి చెందిన యోగా సంప్రదాయాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో ఐక్యరాజ్యసమితి లో ఆమోదించిన తీర్మానం కీలకమని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన యోగా తీర్మానానికి 193 దేశాల్లో 177 దేశాలు మద్దతు ఇవ్వడం యోగాకు ఉన్న విశ్వవ్యాప్త ప్రాధాన్యతను తెలియజేస్తుందని చెప్పారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు కూడా పరిశోధనల ద్వారా నిరూపించారని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక సమతుల్యత, ఒత్తిడి తగ్గింపు, జీవనశైలి మెరుగుదలలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అనేక రకాల వ్యాధులను నియంత్రించడంలో యోగా ఉపయుక్తమని అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడించాయని చెప్పారు.



ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాముఖ్యత పెరిగినప్పటికీ, మనం దానిని ప్రతిరోజూ ఆచరించడంలో కొంత వెనుకబడుతున్నామని అభిప్రాయపడ్డారు. బిజీ జీవితంలో కనీసం రోజుకు 30 నుంచి 40 నిమిషాలు యోగా, ప్రాణాయామం లేదా ధ్యానం కోసం కేటాయిస్తే శరీరానికి, మనసుకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేక కారణం ఉందని, ఈ రోజు ఉత్తర గోళార్థంలో సంవత్సరంలో అత్యంత పెద్ద రోజు కావడం వల్ల దీనికి ప్రాధాన్యం ఉన్నదని తెలిపారు. ఈ ఆలోచనను భారత ప్రధాని నరేంద్ర మోదీ ముందుకు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే అనేక ఆరోగ్య సమస్యలకు యోగా సమర్థవంతమైన పరిష్కారమని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక సంస్థలు, గురువులు యోగా జ్ఞానాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ సమాజానికి అందిస్తున్నారని చెప్పారు. మన పూర్వికులు అందించిన ఈ అమూల్యమైన సంపదను కాపాడుకుంటూ, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఎం.పి. డి. కె అరుణ మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని ఎదుర్కొనడానికి,ఏకాగ్రత పెంపొందించేందుకు,సమతుల ఆరోగ్యంకు యోగా దోహద పడుతుందని అన్నారు.యోగా ను ప్రధాన మంత్రి ఐక్య రాజ్య సమితి ద్వారా ప్రపంచ దేశాల్లో జూన్ 21 ప్రపంచ యోగా డే గా ప్రకటించి నిర్వహించడం వలన యోగా విశ్వ వ్యాప్తం అయిందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎం.పి.డి. కె అరుణ ల యోగా చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు మేగ్యా నాయక్, రమేష్ రెడ్డి, ప్రశాంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి,డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ సింగ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామానుజులు రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె శ్రీనివాసులు,జిల్లా యువజన క్రీడల అధికారి రాజ శేఖర్ రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.ఎం.చంద్ర శేఖర్,డిస్ట్రిక్ ప్రోగ్రామ్ మేనేజర్ డా . సురేష్ నాయక్,సీనియర్ మెడికల్ ఆఫీసర్ లు డా ఆది శేషయ్య,డా. రూత్,డా రాజేందర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు మహిళా సంఘాలు ఆర్థిక సహాయం

**మహమ్మదాబాద్, జూన్ 21 (జనంసాక్షి) :** మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన రుక్కమొల్ల అనిత ఆదివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఆమె కుటుంబం తీవ్ర దుఃఖంలో ఉండగా, గ్రామంలోని పలు సామాజిక సంఘాలు ముందుకొచ్చి మానవత్వాన్ని చాటుకున్నాయి. విషయం తెలుసుకున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సంఘం అధ్యక్షుడు జి.చంద్రయ్య ఆధ్వర్యంలో 7,8వార్డుల సభ్యులు, వార్డు మెంబర్ తలారి భాగ్యలక్ష్మి, జి.పాండు, మాజీ ఉపసర్పంచి బి.రామకృష్ణతో పాటు యువజన సంఘం సభ్యులు కలిసి రూ.21వేల బిఆర్ఎస్ పార్టీ నాయకులు5000, నగదును సమీకరించి అంత్యక్రియల నిర్వహణ కోసం బాధిత



కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

**మానవత్వం చాటుకున్న మహిళాసంఘాలు**

మండలంలోని గాధిర్యాల్ గ్రామ ఎస్సీ కాలనీలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు కూడా తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. తోటి మహిళ మృతితో చలించిపోయిన మహిళా సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి. అంత్యక్రియలకు 6100,రు ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో మహిళా సంఘాలు ఈతరహాలో అంత్యక్రియలకు చేయూతనివ్వడం ఇదే తొలిసారి కావడం విశేషంగా నిలిచింది.మహిళా సంఘాలు మహిళ అంతక్రియలకు ఆర్థిక సాయం చేయడం మండలంలోని ఇదే మొదటిసారి.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, సర్పంచ్ పి వెంకట్రాంరెడ్డి, ఉపసర్పంచ్, హన్మంత్ గౌడ్, టి శ్రీనివాసులు, బి.బాలకృష్ణయ్య, బద్దుల అంజిలయ్య, మహిళా సంఘ అధ్యక్షురాలు, లక్ష్మి, పద్మమ్మ, పార్వతమ్మ, సత్యమ్మ, హంసమ్మ, దాసు, బాలకృష్ణమ్మ, లక్ష్మి, వివో ఏ భీమయ్య అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కొడుకు ఆలనపాలన చూడకముందే తల్లిమృతి



**మహమ్మదాబాద్, జూన్ 21 (జనంసాక్షి) :** 11నెలల పసికందును వదిలి ఓ యువతి మృతి చెందడం మహమ్మదాబాద్ మండలంలో విషాదాన్ని నింపింది.కొడుకు ఆలనపాలన చూసే లోపే తల్లి కన్నుమూయడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. వివరాలలోకి వెళితే.. మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన,రుక్కమొల్ల కృష్ణయ్య,గండీడ్ మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన,అనిత ప్రేమ వివాహం చేసుకుని సుమారు తొమ్మిదేళ్లుగా దాంపత్య జీవితం కొనసాగిస్తున్నారు.వీరికి నాలుగేళ్ల కుమార్తె,11నెలల కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం,గత 25 రోజులుగా అనిత అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతోంది.ఆమె వైద్యంకోసం సుమారు రూ.2 లక్షలు ఖర్చు చేసినప్పటికీ ఆరోగ్యపరిస్థితి మెరుగుపడలేదు.ఆదివారం అర్ధరాత్రి ఆమె మృతి.చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అనిత మృతితో ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోవడం,ముఖ్యంగా 11నెలల పసికందు తల్లి ప్రేమకు దూరం కావడం గ్రామస్తులను కంటతడి పెట్టించింది.

# ఏకాగ్రత పెంపునకు ఏకైక సాధనంయోగ

## ప్రిన్సిపల్ శ్రీలతరెడ్డి



**మల్దకల్, జూన్ 21 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారము ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి విద్యార్థులకు యోగ విశిష్టతను వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి భావోద్వేగాలను నియంత్రించు కోవడానికి, ఒత్తిడిని జయించడానికి యోగా అత్యుత్తమైన సాధనం అని అన్నారు .విద్యార్థులకు ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంచడానికి విలువైన సాధనమని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామాంజనేయులు గౌడ్ విద్యార్థులచే యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, మాధురి, సుధాకర్, నీలవేణి, రంగస్వామి, ఇష్తికర్ అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రశాంతత,ఆరోగ్యమైన జీవనమే యోగా లక్ష్యం**

శరీరం,మనసు శ్వాసల మధ్య సమతుల్యత యోగా ద్వారా సాధ్యమవుతుందని తద్వారా ప్రశాంతమైన,ఆరోగ్యమైన, ఆనందకర జీవన విధానం కొనసాగించవచ్చని ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. ఆదివారంమండలం పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.పతంజలి యోగా నందలి అష్టాంగాలు, అందులోని ఆసనాలు, ప్రాణాయామం ధ్యానం యొక్క ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు తెలియ జేశారు. అనంతరం విద్యార్థులచేత సూక్ష్మ వ్యాయామం ,యోగాసనాలు, ప్రాణామాయాలు, ధ్యానం చేయించారు.వీటిని ప్రతిరోజూ చేయడం ద్వారా శారీరక ఆరోగ్యం,మానసిక ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, జీవన నాణ్యతలో మెరుగుదల కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విష్ణు, సుమలత, ఋషిరాజు, ధనుంజయ, ఆనంద్, రవి విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రపంచ మానవాళికి దివ్యౌషధం యోగ**

**ఎంఈఓ సురేష్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోయోగ నిర్వహించారు. మండల విద్యాధికారి జి.సురేష్ మాట్లాడుతూ భారత దేశం ప్రపంచ మానవాళికి అందించిన దివ్యౌషధం యోగా అని తెలిపారు.ప్రస్తుత యాంత్రిక యుగంలో పరిపూర్ణ ఆరోగ్యం కొరకు ప్రతి ఒక్కరు యోగాను నిత్యజీవితం లో భాగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.ప్రధాని మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరపాలని పిలుపునిచ్చారు.ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరిపేందుకు ఐరాస ఆమోదించిందని తెలిపారు.వివేకానందుడు ఆధునిక యుగంలో ప్రపంచానికి చాటాడని తెలిపారు.యోగాతో బుద్ధి కుశలతలు వికసిస్తాయని,ఏకాగ్రత పెరుగుతుందని,అలసట, ఆందోళన, ఒత్తిడిని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల చేత యోగ ట్రైనర్లు ఉపేంద్ర, విశ్వకర్మ,నీరజ వివిధ రకాల యోగాసానాలు,ధ్యానం చేపించి, యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కొత్తపల్లి జూన్ 21 (జనం సాక్షి) :** కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 ఏళ్ల క్రితం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనంద డోలికల్లో తెలియాడారు. నాడు తమకు విద్యా బోధన అందించిన ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, నారాయణ, వెంకట్రాంరెడ్డి, నర్సింహారెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు . కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కేశవరెడ్డి, కొత్తపల్లి వెంకటయ్య, ఆంజనేయులు, చంద్రశేఖర్, లక్ష్మయ్య గౌడ్, సుజాత, శైలజ, అరుణ, కృష్ణవేణి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణమంటపానికి నూతన హంగులు



**ఎర్రవల్లి, జూన్ 21(జనంసాక్షి):** బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పరిధిలోని విజయరాయి కళ్యాణ మండపంలో పాత ఇంటీరియర్‌ను తొలగించి ఆధునిక సౌకర్యాలతో రీ-మోడలింగ్ పనులు చేపట్టారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి పురేందర్ కుమార్, ఆలయ చైర్మన్ డీకే భరత్ సింహారెడ్డి ఆదేశాల మేరకు ఈ పనులు కొనసాగుతున్నాయి. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో కళ్యాణ మండపాన్ని నూతన రూపంలో తీర్చిదిద్దుతున్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్




**మెదక్ న్యూస్ జూన్ 21 (జనంసాక్షి) :** అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రోజు హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని. పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూ చన్ పల్లి లలో ఘనముగా యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. యోగ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ విద్యార్థులతో కలిసి యోగా చేసి, విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను గురించి వివరించారు.

# గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**మల్దకల్, జూన్ 21 (జనంసాక్షి) :** మండలం పరిధిలో దాసరి పల్లి గ్రామంలో ఆదివారం నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ముందుగా గ్రామదేవత సవారమ్మ అమ్మవారి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆశీస్సులను పొందారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఉండాలని,గ్రామ పంచాయతీ ఉండడం వల్ల గ్రామ ప్రజలకు సమస్యలను పరిష్కారం చేయడానికి ఒక వేదిక భవనంగా ఉంటుందన్నారు.గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి వల్ల గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అంది రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీరాజారెడ్డి,సర్పంచ్ వెంకటేష్,మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ఎక్స్ కోఆప్షన్ నెంబర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

## బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు

**మెదక్, జూన్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని మెదక్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సేవలు తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా వినిపిస్తూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, నేడు దేశానికే ఆదర్శంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా జీవించిన జయశంకర్ సార్ పోరాటం, జీవితం యువతకు



ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం, మన నీళ్లు మన నిధులు మన ఉద్యోగాలు" అనే నినాదంతో ఉద్యమాన్ని బలోపేతం చేసిన ప్రముఖుల్లో జయశంకర్ నిలిచారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తో కలిసి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్ గడ్డమీది. క్రిష్ణ గౌడ్, కౌన్సిలర్ దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాయ. మల్లేశం, నాయకులు ఏనుగుల రాజు, ఇస్మాయిల్, సునీల్, బబ్లు, రవి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# యోగా జీవితంలో భాగం కావాలి

**నారాయణపేట జూన్ 21(జనం సాక్షి):** ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని యోగాతో మంచి ఆరోగ్యం సమకూరుతుందని ప్రధాన వక్తలు స్పష్టం చేశారు. అలాగే ప్రధాని నరేంద్రమోడీ చొరవతోనే ప్రపంచ యోగా దినోత్సవం ప్రతి దేశంలో జరుపుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం నారాయణపేట లోని పతంజలి యోగా కేంద్రంలో జిల్లా యోగా అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, కుంగ్ ఫు అధ్యక్షుడు రఘువీర్ యాదవ్, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత, వైస్ చైర్మన్ మంజుల యోగా గురువులు ప్రజాప్రతి నిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో యోగా సాధన చేశారు. అనంతరం యోగా గురువులు కుంగ్ -ఫ్యూ విద్యార్థుల చేత వివిధ యోగాసనాలను ప్రదర్శిస్తూ, పాల్గొన్న వారితో యోగాభ్యాసం చేయించారు. యోగా సేవలను గుర్తిస్తూ గురువులను ఘనంగా సన్మానించారు. నిత్యం పతంజలి యోగా కేంద్రంలో యోగాభ్యాసం చేస్తున్న సాధ కులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



# ఆరోగ్యానికి రాజ యోగం

### యోగా సాధనతో మానసిక ప్రశాంతత
### జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 21 (జనంసాక్షి)**

అందరూ ఆధునిక జీవన వ్యవహార శైలితో నిత్యం... ఏదొక రూపంలో ఒత్తిడి అనుభవిస్తున్నవారే.. వీటి నుంచి బయటకు రావడానికే.. 'యోగా'– ఇది ప్రపంచవ్యాప్తంగా అందరూ తెలుసుకున్న సత్యం.. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆదివారం ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్చెరు, నారాయణఖేడ్, సదాశివపేట, అమీన్పూర్ తదితర పట్టణాలలో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు.

**ఆరోగ్యమే మహాభాగ్యం :** ఆరోగ్యమే మహాభాగ్యం. సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించాలంటే యోగా ద్వారానే సాధ్య మవుతుంది. ఉరుకులు.. పరుగుల జీవనశైలి మానవాళి ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తోంది. సరైన వ్యాయా మం లేకపోవడం, ఆహారపు అలవాట్లు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్నాయి. చిన్నపిల్లాడి నుంచి ముదుసలి వరకు చిరాకు పడే సందర్భాలు కోకొల్లలు. పతనావస్థకు దారితీస్తున్న ఈ విపత్కర పరిణామానికి చరమాంకం పలికే సంజీవనిగా మారింది యోగా. ఎందరో గురువులు సాధనతో దీన్ని నిరూపించారు. అనేక రుగ్మతలను ఆసనాల ద్వారా నయం చేసుకోవచ్చు. ఈ క్రమంలో యోగా ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కొంతమంది అధికారులు 'జనంసాక్షి'తో వారి మనోభావాలు..



### బడలిక ఉండదు
**ఎంఈఓ విద్యాసాగర్, సంగారెడ్డి**



రోజూ క్రమం తప్పకుండా యోగా చేస్తే ఎటువంటి ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. యోగా చేయటం ద్వారా వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు, తెల్ల వారుజామున యోగతో బడలిక పోతుంది. నిత్యం సాధన చేస్తే రుగ్మతలు దరి చేరవు.

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం
**కేజీబీవీ ప్రత్యేక అధికారిని కవిత, తాటిపల్లి**



అందరికీ యోగా, అంద రికీ ఆరోగ్యం ఇదే మనం దరి నినాదం. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ జీవనంలో చాలా ఆటుపోట్లు ఎదు ర్కొంటున్నారు. వీటిన్నింటి నుంచి బయటపడాలంటే కనీస యోగాసనాలు నేర్చు కోవడం తప్పనిసరి. యోగాపై ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగి ఉండాలి.

### యోగా తప్పనిసరి
**ప్రధానోపాధ్యాయులు యాదగిరి, మల్కాపూర్**



పూర్వం వయసుకు తగ్గట్టుగా పనులు ఉండడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉండేవి కావు. నేడు యంత్రాలు అందుబాటులో ఉండడంతో శరీరానికి శ్రమ లేక అనారోగ్యం పాలవుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి ప్రతిఒక్కరు యోగా చేయాలి. నేటికాలంలో యోగా తప్పనిసరిగా మారింది. శరీరక, మానసిక ఒత్తిడి నుంచి చక్కని ఉపశమనం ఇస్తుంది.




### ప్రశాంత జీవనానికి యోగా : మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పుణ్య శైలజ



యోగా చేయడం వలన ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. మానసిక ప్రశాంతతో జీవనాన్ని కొనసాగించడానికి యోగా ఉత్తమమైనది. వివిధ ఆసనాలు, క్రియలను అభ్యసించడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు చరుగ్గా పనిచేస్తాయి. యోగ ఆరోగ్యదాయిని నిత్యం యోగ సాధన తో అనారోగ్య సమస్యలను అధికమించవచ్చు.

### ప్రతి ఒక్కరూ యోగా చేయాలి
**మండల విద్యాధికారి దశరథ్, కొండాపూర్**



కష్టమని కాకుండా ప్రతి ఒక్కరూ ఉదయం, సాయంత్రం ఒక గంట యోగా సాధన చేయాలి. తద్వారా అనేక రుగ్మతలు తగ్గుతాయి. మానసిక ప్రశాంత చేకూరుతుంది.

### యోగా సాధనకు మార్గాలివే.. : డాక్టర్ కృష్ణమూర్తి, సంగారెడ్డి



ప్రశాంతమైన వాతావరణంలో సాధన చేయాలి. చాప, జంఖాణ లేదా దుప్పటిపైన కూర్చుని చేయాలి. శరీరం, మనసునే కాకుండా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ అలసిపోయి ఉన్నప్పుడు, ఒత్తిడి, ఆందోళన పరిస్థితిల్లో చేయకూడదు. నీరసంగా ఉంటే గోరువెచ్చని నీటిలో తేనె వేసుకుని తాగాలి. తర్వాత ఖాళీ పొట్టతో గానీ తేలికపాటి ఆహారం తీసుకున్న తర్వాత యోగా సాధన చేయాలి. యోగాభ్యాసానికి ముందే మల, మూత్ర విసర్జన చేయాలి. ప్రణాయామ నియమాలను కచ్చితంగా పాటించాలి. శక్తికి మించి సాధన చేయకూడదు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

### ఎంఈఓ సి.శ్రీనివాస్ రెడ్డి



**తెలకపల్లి, జూన్ 21, (జనం సాక్షి):** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రాకొండ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ముఖ్యమైన యోగాసనాలు, సూర్య నమస్కారాలు, భుజంగాసనం, వీరభద్రాసనం, తారాసనం ,పాదహస్తాసం మొదలగునవి విద్యార్థులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు తమ దినచర్యలో భాగంగా యోగాసనాలు వేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మెనూ ప్రకారంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయినీలు బాలేశ్వరమ్మ, జ్యోతి, సరస్వతి, సి అర్ పి రేనయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**ఉర్కొండ జూన్ 19,(జనం సాక్షి );** నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామంలో శ్రీ వెంకటరమణ ఆసుపత్రి వారిచే డాక్టర్ రంజిత్ విరమళ్ళ జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్ బెక్కర సునీత రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో సాధారణ వ్యాధులు, షుగర్, రక్తపోటు, పిల్లల ఆరోగ్య సమస్యలు, అనుభవజ్ఞులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. ఈ శిబిరంలో బీపీ (రక్తపోటు), షుగర్ (రక్త చక్కెర), ఈసీజీ (గుండె పరీక్ష)లు పరీక్షలు, కంటి పరీక్ష, ఫిజియోథెరపీ మెడనొప్పి, నడుంనొప్పి, మొక్కలనొప్పులు పక్షవాతం వంటి సమస్యలకు చికిత్స చేశారు. అవసరమైన మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందని వెంకటరమణ హాస్పిటల్ వైద్యులు డా. శరత్ వీరమల్ల (జనరల్ మెడిసిన్), (షుగర్ వ్యాధి నిపుణులు), డా. రంజిత్ వీరమల్ల ఎంబిబిఎస్ ఎండి (పిల్లల వైద్య నిపుణులు )డా. వెంకటస్వామి ( కంటి వైద్య నిపుణులు)డా.నాగరాజు (ఫిజియోథెరపిస్ట్), డా. వివేకానంద. (ఫస్ట్ ఎయిడ్ నిపుణులు ),డా. నవనీత యశోద ఆసుపత్రి వారి వైద్య బృందం చే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిరుపేదలైన వృద్ధులు, పిల్లలు, మహిళలు వందలాదిమంది ఈ శిబిరానికి హాజరై బీపీ ,షుగర్ పరీక్షలు, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ రంజిత్ విరమళ్ళ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యరాణి శివ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

### సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి

**సదాశివపేట జూన్ 21(జనంసాక్షి) :** అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో మంజూరు చేయిస్తామని సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న , మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ మోహన్ గౌడ్,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, సన్నబియ్యం, రేషన్ కార్డులు, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు విజయలక్ష్మి శివానంద్ గౌడ్,తులసి సత్యనారాయణ, భారతమ్మ బాబు,గ్రామ ఉప సర్పంచ్ కిష్టమ్మ, వార్డు మెంబర్లు,నాయకులు భీమ్ సేన రెడ్డి ,గంగన్న, బస్వరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జమీల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాని సురేష్ గౌడ్,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెదక్ రోడ్లపై చెత్త వేస్తే పెద్ద నిబంధనలు కఠినతరం



**మెదక్ మున్సిపాలిటీ జూన్ 21 (జనంసాక్షి) :** మెదక్ పరిసర ప్రాంతా లను వార్డు నెంబర్ 12 వార్డు గల స్క్రాప్ షాప్ పరిశు భ్రంగా ఉంచేందుకు మున్సిపల్ అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమిం చారు. రోడ్లు, కాలువల్లో చెత్త వేయడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో చెత్త తగలబెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.జరిమానాల వివరాలు తొలిసారి తప్పు చేస్తే రూ. 500 నుంచి రూ. 1000 వరకు జరిమానా విధిస్తారు.రెండోసారి పునరావృతమైతే: రూ. 3000 వరకు జరిమానా పడుతుంది.

# యోగం చేయండి.. ఆరోగ్యంగా జీవించండి

### హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డా. అనిల్ కుమార్

**చేర్యాల (జనంసాక్షి) జూన్ 21 :** యోగం చేయండని ఆరోగ్యంగా జీవించండని హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డా. అనిల్ కుమార్ అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2026 సందర్భంగా ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అధ్యక్షతన ఆకునూరు గ్రామ ప్రజలకు యోగా ప్రాముఖ్యతను తెలుపుతూ యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే అద్భుతమైన జీవన విధానం, చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ యోగా ఎంతో ప్రయోజనకరమైనదని అన్నారు. యోగా వల్ల శారీరక దృఢత్వం మరియు వశ్యత పెరుగుతుందని,మానసిక ప్రశాంతత ఏకాగ్రత మెరుగుపడుతుంది.ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో సహాయపడుతుందన్నారు.



సమగ్ర ఆరోగ్యం ఆనందకరమైన జీవితాన్ని అందిస్తుందని ఆయుష్ యోగా ఇన్‌స్ట్రక్టర్ అయిన బునాద్రి కిషన్ యోగ శిక్షణ లో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, వార్డ్ సభ్యులు, ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులకు తాత్కాలిక భవనం కేటాయింపు



**గుమ్మడిదల, జూన్ 21 (జనంసాక్షి) :** నిర్మాణ దశలోనే నిలిచిపోయి నిరుపయోగంగా మారిన భవనాన్ని అంగన్వాడీ కేంద్ర నిర్వహణకు తాత్కాలికంగా కేటాయించడంతో చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా ముందడుగు పడింది. ఈ నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భవనాన్ని అంగన్వాడీ కేంద్రానికి అప్పగించారు. చిన్నారులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణంలో విద్యా, పోషకాహార సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని స్థానికులు అధికారులను కోరారు. చిన్నారుల సంక్షేమం కోసం చేపట్టిన ఈ చర్యను ప్రజలు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు. స్థానిక ప్రజల సహకారంతో చిన్నారుల భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ఆయురారోగ్యాలతో జీవించాలి

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**శివ్వంపేట జూన్ 21 జనంసాక్షి :** మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మనువడు శివ యొక్క మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఎస్ఆర్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ లు హాజరై, చిన్నారికి ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా వారు బాలుడు శివ పుట్టినరోజు కేక్ కట్ చేయించి, చిన్నారిని ఎత్తుకొని ఆశీర్వదిస్తూ శుభాశీస్సులు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, సుహాసిని రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ మనువడు, మరో నాయకుడు శివ అల్లుడీ మొదటి పుట్టినరోజు వేడుకలకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. చిన్నారి శివకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, ఉన్నత చదువులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, నర్సింహా గౌడ్, సాయి గౌడ్ దంపతులు శివంపేట నర్సాపూర్ ప్రాంత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శంకరంపేట్ సర్పంచ్ చంద్రశేఖర్ కాంగ్రెస్‌లో చేరిక



**చిన్న శంకరకంపేట్, జూన్ 21 (జనంసాక్షి) :** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతపద్మనాభ స్వామి దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించారు, మైనంపల్లి హనుమంతరావుకు గజమాలతో ఘన స్వాగతం పలికారు, స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ తో పాటు పలువురు పాలకవర్గ సభ్యులు పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా హన్మంత రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపు తగాదాలు లేకుండా అంతా కలిసిమెలిసి ఉంటూ ఈ సందర్భంగా నియోజకవర్గన్ని అభివృద్ధి పరుచుకోవాలని తెలిపారు, సర్పంచ్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మెదక్ ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్న పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మోహన్ నాయక్, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ జెడ్పీటిసి పోతరాజు రమణ,శ్రీమాన్ రెడ్డి, రామకృష్ణయ్య, యాదవరావు, శివకుమార్, ప్రియ నాయక్, రాజ్ కుమార్ గౌడ్ మరియు పలు గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల హక్కుల సాధనకై జూన్ 25న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 21, (జనం సాక్షి) :** రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌ల హక్కుల రక్షణ వారి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25 జూన్ 2026 న హైదరా బాద్‌లోని ధర్నా చౌక్ (ఇందిరా పార్క్) వద్ద భారీ "మహా ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు కార్తీక్ తెలిపారు. ఆదివారం మెదక్ కేంద్రంలోని సాయిబాలాజి గార్డెన్ లో జిల్లా ఉపసర్పంచుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహా ధర్నా ఉదయం 10:00 గంటలకు ప్రారంభం కానుంది. "ఆత్మ గౌరవమే లక్ష్యం! హక్కుల సాధనే ధ్యేయం!" అనే నినాదంతో ఉప సర్పంచ్ ల ఫోరం - తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయడం కోసం ఫోరం నాయకులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ గౌడ్, మహేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులుగా అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు నర్సా గౌడ్, కోశాధికా రీ గా ఉమామహేశ్వరి, మరియు జిల్లా కార్యదర్శి రాజు లతో పాటు కార్యవర్గంనూ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చలో అర్హత హైదరాబాద్ ధర్నా చౌక్ ఇంద్ర పార్క్ ఈనెల జూన్ 25న పోస్టర్ ఆవిష్కరించారు.

## ఇందిరమ్మ ఇండ్లతో సరికొత్త వెలుగులు

### మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



**పాపన్నపేట, జూన్ 21 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో సరికొత్త వెలుగులు సంతరించుకున్నాయని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం అబ్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి లబ్ధిదారులు రాణేమ్మ వెంకయ్య,సులోచన అశోక్ ల నూతన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామం లోని ప్రాథమికొన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కై కొబ్బరికాయ కొట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,పార్టీ నాయకులు..ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంత్ అప్పు,గౌస్,ఖలీమ్,శ్రీనివాస్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నీట్ పున:పరీక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (జనం సాక్షి) :** జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పునర్ పరీక్ష నమోదు చేసుకోగా ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో ఏర్పాటు చేసిన తొమ్మిది పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు నమోదు చేసుకోగా, 2,597 మంది హాజరయ్యారు. 327 మంది గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. మొత్తం హాజరు శాతం 88.8గా నమోదైంది. పరీక్షా కేంద్రాల వారీగా పరిశీలిస్తే, జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఇ/ఇసిఇ బ్లాక్ సెంటర్-1లో 480 మందికి గాను 422 మంది హాజరై, 58 మంది గైర్హాజరయ్యారు. జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మెకానికల్ బ్లాక్ సెంటర్-2లో 480 మందికి గాను 427 మంది హాజరై, 53 మంది గైర్హాజరయ్యారు. తారా ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) కేంద్రంలో 480 మందికి గాను 429 మంది హాజరై, 51 మంది గైర్హాజరయ్యారు. ఎద్దు మైలారం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ కేంద్రంలో 356 మందికి గాను 305 మంది పరీక్ష రాయగా, 51 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళలు) కేంద్రంలో 240 మందికి గాను 217 మంది హాజరై, 23 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు, సంగారెడ్డి కేంద్రంలో 240 మందికి గాను 223 మంది హాజరై, 17 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీజిహెచ్ఎస్ పటాన్‌చెరువు కేంద్రంలో 240 మందికి గాను 217 మంది హాజరుకాగా, 23 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీహెచ్ఎస్ పోతిరెడ్డిపల్లి కేంద్రంలో 240 మందికి గాను 208 మంది హాజరై, 32 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలుర) కేంద్రంలో 168 మందికి గాను 149 మంది హాజరై, 19 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షను విజయవంతంగా నిర్వహించారు.

## జర్నలిస్ట్‌ను పరామర్శించిన మంత్రి దామోదర్

**సంగారెడ్డి, జూన్ 21 (జనంసాక్షి) :** సికింద్రాబాద్- బోయినపల్లి లోని హెకా రిహబ్ సెంటర్ లో బ్రెయిన్ స్ట్రోక్ కు గురై చికిత్స తీసుకుంటున్న ఆందోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు కనకంటి భూమయ్యా ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. భూమయ్య కు మెరుగైన చికిత్స అందించాలని



జిల్లా వైద్యశాఖ అధికారి ని మంత్రి ఆదేశించారు.

## ఘనంగా ఇంటర్నేషనల్ ఒలంపిక్ డే



**మక్తల్, జూన్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏపీ. జితేందర్ రెడ్డి ,పి. మల్లారెడ్డి ఆదేశాల మేరకు జూన్ 23 న ఇంటర్నేషనల్ ఒలంపిక్ డే ను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా ఒలంపిక్ డే రన్ నిర్వహణ కమిటీ చైర్మన్ బి.గోపాలం ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా క్రీడాకారిణులు, క్రీడాకారులు అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం ప్రాముఖ్యతను ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఘనంగా ఒలంపిక్ డే పరుగును నిర్వహించారు. ఈ ఒలంపిక్ డే పరుగును డాక్టర్ మణికంఠ గౌడ్, బి.గోపాలం క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం స్టేడియం గ్రౌండ్లో జరిగిన సమావేశంలో బి.గోపాలం, డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ఆధునిక ఒలంపిక్ క్రీడల వ్యవస్థాపకుడు డి కూ బర్టన్ ద్వారా 1948 జూన్ 23 నుండి ప్రపంచమంతట ప్రతి సంవత్సరం జూన్ 23న ఒలంపిక్ డే పరుగును నిర్వహించుకుంటున్నామని తెలిపారు. క్రీడల ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తేవడం, శాంతిని పెంపొందించడం, చురుకైన జీవనశలిని ప్రోత్సహించడము, ఆత్మవిశ్వాసాన్ని నింపడం, ఒలంపిక్ విలువలైన శ్రేష్టత, గౌరవము, స్నేహము ,ఐక్యత, సంఘీభావము, పట్టుదల, క్రీడల పట్ల ఆసక్తిని పెంచడం, క్రీడలలో గెలవడం కాదు పాల్గొనడమే ముఖ్యం. జీవితములో జయించడం కాదు పోరాడటమే ముఖ్యం. ప్రయత్నించకపోతే గెలువ లేరని. క్రీడలలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని వారు తెలిపారు. ఒలంపిక్ డే పరుగును విజయవంతం చేసినందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బి.గోపాలం కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారిణులను, పీఈటీలను మెడల్స్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి.గోపాలం, తాన్ సింగ్, డాక్టర్ మణికంఠ గౌడ్, కోళ్ల వెంకటేష్, జి. శివకుమార్, వాకిటి హనుమంతు, రహీం పటేల్, హెచ్ఎం కురుమయ్య, తాయప్ప, అంబదాస్, రవూఫ్, మూర్తి, పిడి, పీఈటీలు అమ్రేష్, దామోదర్, స్వప్న, రమ్య, చంద్రకళ, అవంతి, రేణుక, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఆశయ సాధనే నిజమైన నివాళి

### బూర్గుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల, జూన్ 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సిద్ధాంతకర్త, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని జడ్చర్లలో ఘన నివాళులు అర్పించారు. ఆదివారం బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. తన జీవితాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన ఆయన, ఉద్యమానికి బలమైన సిద్ధాంత పునాదులు వేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రాంతంపై జరుగుతున్న వివక్షను గణాంకాలతో సహా దేశవ్యాప్తంగా చర్చనీయాంశం చేసిన ఘనత ఆయనదేనని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటికీ, ఆయన కలలు కన్న సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి, విద్యా పురోగతి వంటి లక్ష్యాలను చేరుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## తొగర్‌పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**తొగర్‌పల్లి, జూన్ 21 జనంసాక్షి :** తొగర్‌పల్లి గ్రామంలో ఆదివారం వినోద్ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్, సంగారెడ్డి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు షుగర్, బీపీతో పాటు వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరానికి గ్రామంలోని పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పొందారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, వినోద్ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఇలాంటి మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్య బృందం, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

### ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి
### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి జూన్ 21 (జనంసాక్షి) :** ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని మన్నె వర్ జలాల్పూర్ లోని కాళీమాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నక్షత్ర వనమహోత్సవం లో భాగంగా నాయకులతో కలిసి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు గ్రామాలలో ఆలయాలను పునరుద్దించుకోవడం ఎంతో శుభ సూచకమని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటిన మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంచుకోవాలని ఆమె అన్నారు కాళీమాత అమ్మ వారి దీవెనలతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పటలు బాగా పండాలని అమ్మవారిని కోరినట్టు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి ప్రతాపరెడ్డి సహకారం శ్రీనివాస్ గౌడ్ జగ్గ అశోక్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి గన్నవరం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు



## చిన్నారులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**శివ్వంపేట జూన్ 21 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు, స్వర్గీయ పిట్ల సత్యనారాయణ కుమారుడు పిట్ల ధనుష్, కుమార్తె పిట్ల హారిణిల కొత్త బట్టల అలంకరణ వేడుకలు ఆదివారం మండల పరిధిలోని దొంతి జీవన్ దివ్య గార్డెన్ లో జరిగాయి. ఈ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, తాజా మాజీ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, జిల్లా పరిషత్ మాజీ కోప్షన్ సభ్యులు మన్సూర్, నాయకులు ఎండి. లాయక్, నీరుడి బాబు, బుద్దుల భిక్షపతి, హరి ప్రసాద్ సీహెచ్. శ్రీనివాస్ గుప్తా, రాహుల్, మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ లు హాజరై చిన్నారులను ఆశీర్వదిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా చెయ్.. ఆరోగ్యం పట్టు



**వెల్దుర్తి, జూన్ 21 (జనంసాక్షి) :** ప్రతిరోజు యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కాంప్లెక్స్ హెచ్ఎం సాంబయ్య తెలిపారు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పి.ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు అనంతరం సాంబయ్య మాట్లాడుతూ ఉదయం నిద్ర లేచిన వెంటనే యోగ చేయాలని అప్పుడే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రస్తుత ఆధునిక మనిషి ఆరోగ్యంగా జీవించడానికి యోగా చేయడం నేర్చుకోవాలన్నారు ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను అభ్యసించాలని ఆయన సూచించారు విద్యార్థులు కూడా మానసిక శారీరక ఆరోగ్యం పరిపూర్ణ వికాసం పొందడానికి యోగా చయాలని సాంబయ్య విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీడీ శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు

## కిరాణ వర్తక పరపతి సంఘం ఆధ్వర్యంలో విహారయాత్ర

**చేర్యాల (జనంసాక్షి) జూన్ 21 :** కిరాణ వర్తక పరపతి సంఘం అధ్యక్షులు శేరి బాలనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఘానుగాపూర్ దత్తాత్రేయ స్వామిని గోకర్ణం మహ బలేశ్వర్ స్వామిని మరియు మురుదేశ్వర్ లో మురుదేశ్వర్ స్వామిని దర్శించుకొని తెలంగాణ రాష్ట్రంలో బారీ వర్షాలు కురిసి రైతులకు పుష్కలంగా పంటలు పండాలని సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుంది రైతులకు పంటలు పండితేనే వారి వద్ద డబ్బులు ఉంటాయి మా వ్యాపారాలు బాగా నడుస్తాయి కాబట్టి వర్షాలు పడాలని మొక్కులు చెల్లించుకున్నారు. విహారయాత్రలో ఉపాధ్యక్షులు మంకాల రాజు గుప్త, కార్యదర్శి అయిత లింగం గుప్త, కోశాధికార్లు వెల్దె శ్రీనివాస్ గుప్త, బచ్చు రమేష్ గుప్త, ఉప కార్యదర్శి అవుశర్ల బాలరాజు మరియు పరపతి సంఘం సభ్యులు ఉన్నారు.



# ప్రత్యేక సమగ్ర సవరణపై శిక్షణ

### ప్రక్షాళనతో అనర్హుల ఓట్ల తొలగింపు
### మండల ఎన్నికల అధికారి, తహసిల్దార్ ప్రభువులు



**న్యాల్‌కల్, జూన్ 21, (జనం సాక్షి) :** ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంతో ఓటర్ల జాబితా నుంచి అనర్హులను తొలగించేందుకే రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ మేరకు బిఎల్‌ఓలు, బిఎల్‌ఎలు, అధికార, విపక్ష పార్టీ అధ్యక్షులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని మండల ఎన్నికల అధికారి, తహసిల్దార్ ప్రభువులు స్పష్టం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రీతిక్ జైన్ ఆదేశం మేరకు శనివారం న్యా ల్ కల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం బిఎల్‌ఓలు, మధ్యాహ్నం బిఎల్‌ఎలు, వివిధ పార్టీలకు చెందిన శ్రేణులకు శిక్షణ ఇచ్చారు. మండలంలో ప్రత్యేక సమగ్ర సవరణ / ఓటర్ జాబితా ప్రక్షాళన కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు నిర్దేశించిన ప్రకారం పకడ్బందీగా పూర్తిచేయాలని బిఎల్‌ఓ లకు ఆదేశించారు.

బిఎల్‌ఓలకు ప్రత్యేక శిక్షణ

మండలంలోని బిఎల్‌ఓ లు, బిఎల్‌ఏ లు, మండలంలోని వివిధ పార్టీల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక మాస్టర్ ట్రైనర్ వెంకట్ రెడ్డి ప్రత్యేక సమగ్ర సవరణపై శిక్షణ ఇచ్చారు. ఉదయం న్యాల్ కల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్‌ఓ లకు, మధ్యాహ్నం మండల పరిషత్ సమావేశ మందిరంలో బిఎల్‌ఎ లకు శిక్షణ ఇచ్చారు. ఈనెల 25 నుండి జూలై 24 వరకు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి "ప్రత్యేక సమగ్ర సవరణ" కార్యక్రమం పై శిక్షణ ఇచ్చారు. కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే జాబితాలో చేర్చడం, ఓటరు జాబితాను ఆధార్ కార్డుకు అనుసంధానం చేయడం, అనర్హులను తొలగించడం, అర్హత కలిగిన ఓటర్లను జాబితాలో చేర్చడం, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అక్టోబర్ 1న ప్రక్షాళన చేసిన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని.. అక్టోబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు కొత్త ఓటర్లను నమోదు చేసుకోకూడదని వివరించారు. కార్యక్రమంలో ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్, అధికార, విపక్ష పార్టీ నేతలు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు సర్పంచులు, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు హాజరయ్యారు.




## పంట నష్టపోకుండా సకాలంలో ఎరువులు విత్తనాలు అందించాలి

### మైసయ్య యాదవ్



**శివ్వంపేట, జూన్ 21 (జనంసాక్షి) :** వానకాలం రైతు భరోసా డబ్బులు జూన్ చివరి వరకు రైతు ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రతి సంవత్సరం వరి పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా స్కీము సరైన టైంలో రైతులకు ఇవ్వడం లేదని మైసయ్య యాదవ్ అన్నారు. వరి నాట్లు అయిపోయాక చివర దశలో డబ్బులు ఖాతాలో వేయడంతో రైతులు అధిక వడ్డీలకు అప్పుగా డబ్బులు తెచ్చి పెట్టుబడులు పెట్టడం వలన రైతుకు భారం అవుతుందని మైసయ్య యాదవ్ గుర్తు చేశారు. ప్రభుత్వం వానకాలం పంటకు జూన్ చివరి వరకు, యాసంగి పంటకు డిసెంబర్ చివరి వరకు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తే రైతుకు పెట్టుబడి కింద సాయం అవుతుందని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లు కృషి చేసి అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలనీ మైసయ్య యాదవ్ కోరారు. అలాగే రైతులు పంట నష్టపోకుండా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం పంట ప్రణాళిక సిద్ధం చేయాలని రైతు నష్టపోకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే నని మైసయ్య యాదవ్ రైతు సంఘం పక్షాన ప్రభుత్వనికీ విజ్ఞప్తి చేశారు.

# రత్నాపూర్ రోడ్డు దుస్థితికి మోక్షమెన్నడు

## ఎంపీడీఓకు మొర పెట్టుకున్న గ్రామస్తులు



**సంగారెడ్డి (జనంసాక్షి):** ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగాలు మారుతున్నాయి. దశాబ్దాల కాలంగా బీటలు వారి ప్రమాదకరంగా మారిన రోడ్డుకు మోక్షం మాత్రం లభించడం లేదంటూ.. మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన విజయ్, లోకేష్, లాజర్, ప్రవీణ్, రాజు, ధనరాజ్, తదితరులు స్థానిక ఎంపీడీఓ కు మొర పెట్టుకొని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. శనివారం సాయంత్రం గ్రామానికి చెందిన పలువురు యువత న్యాల్ కల్ లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ షాగుప్తా ఇర్ఫాత్ కు ఫిర్యాదు చేశారు. చాల్కి ప్రధాన కూడలి నుండి మరియం పూర్ కూడలి, కర్ణాటక సరిహద్దు ప్రధాన కూడలి మల్గి గ్రామాల మీదుగా రాకపోకలు సాగించే రత్నాపూర్ గ్రామ రోడ్డు మరి దారుణంగా, పెను ప్రమాదకరంగా మారడంతో తరచుగా ప్రమాతల బారిన పడాల్సి వస్తుందని వాపోయారు.





వ్యవసాయం, వ్యాపారం, విద్య, ఆరోగ్యం, ఉపాధి, తదితర అవసరాల కోసం అనునిత్యం న్యాల్ కల్, నారాయణఖేడ్, బీదర్ కు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందిగా మారింది. అనునిత్యం వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, పదుల సంఖ్యలో ఇతర వాహనాలతో పాటు సామర్థ్యానికి మించి ఇసుక, మట్టి, కంకర, చెరకు, తదితర వాహనాల రాకపోకలతో రోడ్డు చిద్రమై ప్రమాదకరంగా మారిందని వివరించారు. పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్, తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి రోడ్డును మెరుగుపరచాలని కోరారు.

# నీట్ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**మెదక్ బ్యూరో చీఫ్, జూన్ 21 (జనంసాక్షి) :** జిల్లాలో నిర్వహిస్తున్న నీట్ 2026 రీ-ఎగ్జామినేషన్ సందర్భంగా మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, అభ్యర్థుల ప్రవేశ ప్రక్రియలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో భారతీయ నాగరిక సురక్షా సంహిత సెక్షన్--163 అమల్లో ఉన్నందున ఎవరూ గుంపులుగా నిలబడవద్దని, అనవసర రద్దీ సృష్టించకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. జిల్లాలో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అభ్యర్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





# అవినీతికి పాల్పడుతున్న చైర్మన్‌ను పదవి నుంచి తొలగించాలి

### బోయిని శ్రీనివాస్

**పుల్కల్, జూన్ 21 (జనం సాక్షి):** పుల్కల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ అనంతరావు కులకర్ణి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నందున ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోయిని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డీఏపీ ఎరువుల పంపిణీలో అక్రమాలు జరిగాయని, సొసైటీకి వచ్చిన 100 బస్తాల్లో 50 బస్తాలను చైర్మన్ తన ఇంటికి తరలిస్తుండగా రైతులు ఫోటోలు, వీడియోలతో పట్టుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక విచారణ నిర్వహించి షోకాజ్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. రాజకీయ కక్షతో కాంగ్రెస్‌కు చెందిన రైతు ఇసోజిపేట నర్సింహులకు మంజూరైన గృహ రుణాన్ని రద్దు చేయించారని, సొసైటీ, డీసీసీబీ బ్యాంకుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని కొనసాగిస్తూ ప్రజల భూములు, ఖాతాల సమాచారాన్ని సేకరిస్తున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. 2019లో తీసుకున్న ఎల్‌టీఎఫ్ రుణాన్ని 2022లోనే పూర్తిగా చెల్లించినట్లు ఆధారాలు ఉన్నాయని బోయిని మానెమ్మ పేర్కొన్నారు. అలాగే లస్కరి ఆంజనేయులు కూడా బైక్ రుణాన్ని పూర్తిగా చెల్లించినప్పటికీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సొసైటీ చైర్మన్ అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బోయిని శ్రీనివాస్ తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి



**వనపర్తి రూరల్, జూన్ 21 (జనంసాక్షి) :** వనపర్తి పట్టణంలోని 19వ వార్డులో సూగూరు శేఖర్ కుమార్తె శారీ ఫంక్షన్, నూతన గృహప్రవేశంనకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించి, శేఖర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సూగూరు మురళి సాగర్, రవి, నరేందర్, మన్యం, సురేష్, మింట్, నాయకులు, కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగ



**కొల్చారం, జూన్ 21 (జనంసాక్షి):** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం -2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఉపాధ్యాయులతో కలిసి గ్రామ సర్పంచ్ యోగాసనాలు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన శరీరం అహ్లాదకరమైన మనసు ఆనందకరమైన ఆత్మ యోగాతో సాధ్యం నిత్యం యోగా చేయడం వల్ల అనారోగ్యాలు దరిచేరవని, యోగా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే జీవన విధానం అని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. ఉమారాణి ,ఉపాధ్యాయులు మధుకర్, సంగయ్య, జీవరత్నం, శ్రీనివాస్, పోచయ్య, సునీత, సిద్ధి రాములు, తులసి, ఏలేశం తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రంపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

### ఎంపీ రఘునందన్ రావు

**తూప్రాన్, జూన్ 21 (జనం సాక్షి):** తెలంగాణ రైతుల పేరుతో కేంద్ర ప్రభుత్వంపై అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని, వడ్లు--బియ్యం కొనుగోళ్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. తూప్రాన్‌లో కౌన్సిలర్ చందా అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేశామని చెబుతుండగా, కేంద్రం ఇప్పటికే 50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. కిషన్ రెడ్డి ఇంటి ముందు వడ్లు పోస్తామన్న సీఎం వ్యాఖ్యలు రాజకీయ ప్రగల్భాలేనని విమర్శించారు. "ఇటుక విసిరితే రాయి విసిరి జవాబు చెబుతాం" అంటూ బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా జరిగే చర్యలను సహించబోరని అన్నారు. సన్‌ఫ్లవర్ కొనుగోలు సమస్యల పరిష్కారానికి కేంద్ర వ్యవసాయ శాఖతో సమన్వయం చేసి ప్రత్యేక ఉత్తర్వులు తెప్పించినట్లు తెలిపారు. రైతుల కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు చందా అశోక్, సత్యనారాయణ, వర్గంటి రామ్‌మోహన్ గౌడ్, లయన్ దేవత సాయికిరణ్ గుప్త, బాధే వాసుదేవ్, సంఖ్య యాదగిరి, భూమన్నగారి జానకిరామ్ గౌడ్, పీట్ల పోచయ్య ముదిరాజ్, రొడ్డ మధుగౌడ్, వేణు, ఆడేపు మధు తదితరులు పాల్గొన్నారు.



# బాదుగుల చెరువులో మత్స్యకారులకు తొలగిన అడ్డంకి

### మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు

**కోహెడ జూన్ 21: ( జనంసాక్షి ):** కోహెడ గ్రామ ప్రజల కోసం,మత్స్యకారుల క్షేమం కోసం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ ల మంత్రి పొన్నం ప్రభాకర్ కోహెడ గ్రామానికి డంపింగ్ యార్డ్ కోసం మార్కెట్ కమిటీ యార్డు వద్ద స్థలం కేటాయించారు. గత కొంత కాలంగా బాదుగుల చెరువు వద్ద ఉన్న డంపింగ్ యార్డు వల్ల నీరు కలుషితం కావడం వల్ల చెరువు లో ఉన్న చేపలు చనిపోయి మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఇట్టి సమస్యను స్థానిక సర్పంచ్ బందెల సుజాత- బాలకిషన్ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ స్టల సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.దీనితో కోహెడ రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజల కోసం డంపింగ్ యార్డు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బందెల సుజాత - బాలకిషన్ సమస్యను తీర్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# కాడెద్దులకు, రైతుకు ఉన్న బంధం తండ్రి కొడుకుల బంధం లాంటిది

**రాజాపూర్, జూన్ 21(జనంసాక్షి) :** రైతు పొలం దున్ని విత్తనాలు వేయాడానికి, కాడెద్దులను ఉపయోగించడం మొదలు పెడతాడు. అక్కడి నుండి పంటకు ఎరువులను తీసుకుని పోవాడానికి ఎండ్లబండిని వాడేవారు. పండించిన పంటను మార్కెట్‌కు తీసుకుపోవడానికి ఎండ్లబండిని ఉపయోగించేవారు. అలాంటి ఎద్దులకు రైతుకు ఉన్న బంధం చాలా గొప్పది. ఎందుకంటే రైతు ఎద్దులతో వ్యవసాయం చేసి కుటుంబాన్ని పోషిస్తాడు. అందులో తన కొడుకును పెంచి పోషిస్తాడు. కానీ తన కొడుకుపై ఎంతో ప్రేమ చూయిస్తాడో తనకు వ్యవసాయంలో సహాయపడే ఎద్దులను అంతే ప్రేమతో చూస్తాడు. మల్లేపల్లి రోడ్డులో కాడెద్దులతో ఎరువులను తీసుకుని పోతున్న రైతు.



# గ్రామీణ యువత ప్రతిభకు అవకాశాల వేదికగా సుంకిరెడ్డి ఉచిత శిక్షణ తరగతులు

**కల్వకుర్తి రూరల్, జూన్ 21 (జనంసాక్షి):** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో గత 50 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ తరగతులను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడి బోధన, శారీరక శిక్షణ, పరీక్షల సన్నద్ధతపై వివరాలు తెలుసుకుని వారి కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ లభిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. యువత అభివృద్ధే ప్రాంత అభివృద్ధికి పునాదిగా పేర్కొంటూ, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలోని "సుంకిరెడ్డి స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా కల్వకుర్తిని భవిష్యత్తులో "స్కిల్ హబ్"గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. త్వరలో భాషా నైపుణ్యాలు, ఏఐ, ఐటీ శిక్షణ తరగతులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అభ్యర్థులు మాట్లాడుతూ ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, గ్రాండ్ టెస్టులు, నాణ్యమైన అధ్యాపకుల బోధన తమకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందంతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు



# ప్రశాంతంగా జిల్లాలో నీట్ పరీక్షలు నిర్వహణ

## జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్

**మెదక్ బ్యూరో చీఫ్, జూన్ 21 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగినట్లు కలెక్టర్ ప్రతిమాసింగ్ వెల్లడించారు. జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ ఆదివారం మెదక్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించగా పరీక్షా కేంద్రాన్ని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డీఎస్పీ ప్రసన్నకుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ , సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పటిష్ట ప్రణాళిక ద్వారా సమావేశాలు నిర్వహించుకుని వివిధ శాఖల అధికారులకు సూచనలు సలహాలు అందించడం జరిగిందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా వసతులు కల్పించినట్లు వెల్లడించారు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు అభ్యర్థులను ప్రవేశ ద్వారం వద్ద తనిఖీలు నిర్వహించి లోపలికి అనుమతించడం జరిగిందన్నారు పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ యంత్రాంగం 163 బి.ఎన్.ఎస్ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసి పటిష్ట భద్రత నడుమ పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. 481 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా కేవలం 421 మంది మాత్రమే పరీక్షకు హాజరైనట్లు వివరించారు వివిధ కారణాల వల్ల 58 మంది గైర్హాజర్ కావడం జరిగిందని అన్నారు. నీట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగినట్లు చెప్పారు.

# 23 నుండి భక్త లక్ష్మీనరసింహస్వామి దేవాలయం 8వ వార్షిక ఉత్సవాలు

**నాగర్‌కర్నూల్, జూన్ 21 (జనం సాక్షి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల శ్రీ భక్త లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుండి 25 వరకు నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కాశం శెట్టి విజయలక్ష్మి స్వామి గురు మాత తెలిపారు. ఈనెల 23న మంగళవారం నాడు ఉదయం 9 గంటలకు గణపతి పూజ తో ప్రారంభమై, విశేష హోమాలు, ప్రత్యేక పూజలు ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు దీక్ష హోమం,



ఈనెల 24న బుధవారం ఆంజనేయ స్వామి గణపతి అష్టలక్ష్మి దేవతలకు ప్రత్యేక పూజలు, 10 గంటలకు సుదర్శన హోమం, ఈనెల 25న గురువారం నాడు నరసింహస్వామి వారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం 9 గంటల పూర్ణాహుతి, 10.30 గంటలకు భక్త లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద మంత్రో చరణాల మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నుండి గురువారం వరకు ప్రతిరోజు పాల్గొన భక్తులకు తీర్థప్రసాదాలు పాటు, అన్నప్రసాద పంపిణీ ఉందని అన్నారు. మరిన్ని వివరాలకు భక్తులు సెల్ 9515346860 లలో సంప్రదించాలన్నారు.

# రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు

**రేవల్లి, జూన్ 21 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం చేయుట కొరకై అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష



నాయకులు గ్రామంలో గల చైతన్య యువజన సంగం, గొల్ల కురువ యాదవ సంఘం, మాదిగ జాగృతి సంఘం గ్రామంలో గల అన్ని యువజన సంఘాలు, కుల సంఘాలతో అఖిలపక్ష నాయకులు సమావేశమై మద్దతు తెలుపుట కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అన్ని పార్టీల నాయకులు కుల సంఘాల అధ్యక్షులు సంఘాల అధ్యక్షులు పార్టీలకు అతీతంగా రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలియజేసి తల్పునూర్ గ్రామాన్ని వనపర్తి జిల్లా నుండి నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం చేసే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని అఖిలపక్ష నాయకులు తెలియజేశారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం

## నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 21(జనంసాక్షి):** యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్సవా న్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు సమీపంలో ప్రకృతి ఒడిలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగా సాధన నిర్వహించి యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమ ప్రారంభంలో యోగా శిక్షకుడు కుమ్మరి నర్సింలు పోలీసు అధికారులు, సిబ్బందికి యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయా మ విధానాలను వివరించి ప్రదర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీతో పాటు అధికా రులు, సిబ్బంది వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయా మాలు నిర్వహించి అంత ర్జాతీయ యోగా దినోత్సవా న్ని ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజిల్లా ప్రజలకు, పోలీసులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాం క్షలు తెలియజేశారు. యోగా భారతదేశంలో పుట్టిన గొప్ప ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని, నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యోగాను ఆచరిస్తూ ఆరోగ్యకర జీవన విధానాన్నిఅలవర్చుకుంటున్నారని పేర్కొన్నారు. యోగా అనేది వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చేయగలిగే సమగ్ర ఆరోగ్య సాధన అని తెలి పారు. ప్రతిరోజూ యోగాస నాలు, ప్రాణాయామాలు చేయడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు అనేక అనారోగ్య సమస్యల ను దూరం చేసుకోవచ్చని చెప్పారు. మానసిక ప్రశాం తత, ఏకాగ్రత,ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.ముఖ్యంగా పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది రేయింబవళ్లు ప్రజల భద్రత కోసం విధులు నిర్వర్తిస్తూ తీవ్ర



ఒత్తిడిని ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో యోగా, ధ్యానం ఎంతో ఉపశమనం కలిగిస్తా యని ఎస్పీ తెలిపారు. రోజూ కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులను మరింత సమర్థవం తంగా నిర్వహించవచ్చని సూచించారు.యోగాసనాలు, ప్రాణాయామాలు శరీరంలో ని ప్రతి అవయవానికి మేలు చేయడమే కాకుండా మన సుకు ప్రశాంతతను అంది స్తాయని, గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి కూడా యోగా ఎంతో ఉపయోగ కరమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక ఉత్తమమైన మార్గమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం గా చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎన్.లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, భగవంత్ రెడ్డి, ఆర్ఐ విజయభాస్కర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, విక్రమ్, రమేష్, విజయ్ భాస్కర్, సునీత, శివశంకర్, శిరీష, పేట సర్కిల్ పోలీసు సిబ్బంది, ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన శివారెడ్డి

**నారాయణపేట జూన్ 21(జనం సాక్షి):** నారాయణ పేట శాసన సభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి,మాజీ డీసీసీ సభ్యులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం లింగంపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సురేష్ చారీ నూతన గృహాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ప్రారంబిం చారు. కార్యక్రమం లో గ్రామ



సర్పంచ్ భాగ్యమ్మ జగన్,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి , మైనారిటీ కోఆప్షన్ సభ్యులు గౌస్ కొల్లంపల్లి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, పేరపల్ల మాజీ ఎంపీటీసీ శంకర్, లింగంపల్లి పార్టీ కార్యకర్తలు భీంప్రకాష్, బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ సార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధం పట్టిన చేత్తో కలం పట్టిన విజయ విజయగాథ

**మాజీ మావోయిస్టు విజయ వార్షిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా..**

**భర్త (మాజీ మావోయిస్టు జనార్ధన్ అలియాస్ కృష్ణయ్య) ప్రోత్సాహంతోనే సాధ్యమైంది**

**వీపనగండ్ల, జూన్ 22 (జనంసాక్షి)**

ఒకప్పుడు అడవుల్లో తిరుగుతూ మావోయిస్టు ఉద్యమంలో పాల్గొన్న మహిళ,నేడు విద్య ద్వారా తన జీవితానికి కొత్త దిశను చూపిస్తూ ఆదర్శంగా విజయ నిలిచారు. ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు విజయ అలియాస్ ఎత్తం చిట్టెమ్మ ఇటీవల ప్రకటించిన పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల్లో 383 మార్కులు సాధించి ఆయుధం పట్టిన చేతితో కలం పట్టి విజయ తన ప్రతిభను చాటుకున్నారు.విజయ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి కలిగి ఉన్నప్పటికీ,కుటుంబ పరిస్థితులు,సామాజిక పరిస్థితులు,అనివార్య కారణాల వల్ల ఆమె విద్యాభ్యాసం మధ్యలోనే నిలిచిపోయింది.అనంతరం జీవితంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో అడవి బాట పట్టి మావోయిస్టు ఉద్యమంలో చేరారు.కొన్నేళ్ల పాటు ఆ మార్గంలో కొనసాగిన విజయం తరువాత ప్రభుత్వ పునరావాస విధానాల పట్ల ఆకర్షితురాలై ఆయుధాలను వీడి సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చారు. జనజీవన స్రవంతిలో కలిసిన అనంతరం విద్య ద్వారానే జీవితంలో పురోగతి సాధించవచ్చని భావించిన విజయ మళ్లీ చదువుపై దృష్టి సారించారు.ఎంతో కష్టపడి, పట్టుదలతో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమై సప్లిమెంటరీ పరీక్షలు రాశారు.ఇటీవల విడుదలైన వార్షిక తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి ఫలితాల్లో 383 మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ విద్య మనిషి జీవితాన్ని మార్చగల గొప్ప ఆయుధం అని,గతాన్ని పక్కనబెట్టి భవిష్యత్తును నిర్మించుకోవాలనే సంకల్పంతో మళ్లీ చదువు ప్రారంభించాను అన్నారు.నా భర్త మాజీ మావోయిస్టు జనార్ధన్ అలియాస్ వ్యక్తం కృష్ణయ్య ప్రోత్సాహంతోనే ఉత్తీర్ణత సాధ్యమైందని అన్నారు.ఉద్యమంలో పనిచేసిన వారు లొంగిపోయిన తర్వాత విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.విజయ సాధించిన ఫలితంపై స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.జీవితంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని అందుకోవచ్చని ఆమె నిరూపించారని కొనియాడారు.మాజీ మావోయిస్టుగా ఉన్న స్థితి నుంచి విద్యార్థినిగా మారి చదువులో రాణించడం యువతకు, ముఖ్యంగా చదువు మధ్యలో నిలిపివేసిన వారికి స్ఫూర్తిదాయకమని అన్నారు.విజయ విజయం పునరావాసం పొందిన మాజీ మావోయిస్టులకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆశాజ్యోతి వంటిదని పలువురు పేర్కొన్నారు.విద్యతో కొత్త జీవితాన్ని నిర్మించుకోవాలనే ఆమె సంకల్పం మరెందరికో మార్గదర్శకంగా నిలవనుంది, తన కూతురు నేను ఒకేసారి ఉత్తీర్ణత సాధించడంతో విద్యాశాఖ,పోలీస్ అధికారులు సన్నిహితుల ప్రశంసించారు.


TELANGANA OPEN SCHOOL SOCIETY
SSC Public Examinations - APRIL-2026
MEMORANDUM OF MARKS

Student Details:

| | | | |
|---|---|---|---|
| Hall Ticket Number : | 2627020056-1 | Admission No : | 2527070103? |
| Name of the Candidate : | M CHENNAMMA | | |
| Father's Name : | M RAMULU | PH : | |
| Medium : | TELUGU | DOB : | 01/01/1978 |
| A.I Code & Name : | 270701 - ZPHS,KETHAPALLY,PANGAL(M),PANGAL | | |

Marks Details :

| Subject Code | Subject | Maximum Marks | Marks Secured | Grade | Result |
|---|---|---|---|---|---|
| 202 | ENGLISH | 100 | 75 | B1 | P |
| 209 | TELUGU | 100 | 74 | B2 | P |
| 211 | MATHEMATICS | 100 | 69 | B2 | P |
| 212 | SCIENCE & TECHNOLOGY | 100 | 78 | B1 | P |
| 213 | SOCIAL STUDIES | 100 | 87 | A2 | P |
| Grand Total : | | 500 | 383 | Result : PASS | |







## టార్గెటకంటే ఎక్కువ ధాన్యం కొనమంటూ ప్రకటించడం దుర్మార్గం

**కేటీదొడ్డి, జూన్ 21 (జనంసాక్షి):** గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మండల బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి, మంత్రులు కేంద్రం నిర్దేశించిన టార్గెట్‌కు మించి ధాన్యం కొనుగోలు చేయబోమని ప్రకటించడం అత్యంత బాధ్యతారాహిత్యమని విమర్శించారు. గతంలో ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు రైతుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. యూరియా సరఫరా, గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు, తరలింపు తదితర అంశాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో సాగునీరు, గోదాములు, కొనుగోలు కేంద్రాలు, రైతు వేదికలు, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాల ద్వారా రైతులకు పూర్తి భరోసా కల్పించారని గుర్తు చేశారు. రైతు బీమా కోసం ప్రభుత్వం రూ.440 కోట్లు చెల్లించకపోవడంతో మరణించిన రైతుల కుటుంబాలకు బీమా సొమ్ము అందడం లేదని, ఇప్పటి వరకు మరణించిన రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుబంధు పంపిణీని ప్రచార కార్యక్రమంగా మార్చి ప్రభుత్వ నిధులను వృథా చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చక్రధర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రవి, వీరారెడ్డి, సురేష్, కిష్టప్ప, గోపి, దుబ్బన్న, వీరేష్, జయప్ప, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్‌గా వి. సురేష్



**నాగర్‌కర్నూల్, జూన్ 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల పరిరక్షణ ఆలయాల అభివృద్ధి గేయంగా పనిచేస్తున్న బిజెపి ఎండోమెంట్ సెల్ ధార్మిక నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ గా వి.సురేష్ ని నియమించి నందుకు తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు కి, ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ సూర్య ప్రకాష్, కి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వి సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు నేను అన్ని విధాలుగా ఈ జిల్లాలో సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలను సందర్శించి ఆలయాల నిర్వహణ ఆలయ భూములు సిబ్బంది తదితర అన్ని విషయాలను కులంకుశంగా తెలుసుకొని త్వరలోనే ఒక కమిటీ ఏర్పాటు చేస్తాను, జిల్లాలోని అన్ని ఆలయాలలో పనిచేస్తున్న పూజారులు, సిబ్బంది వారి ఇబ్బందులను పరిష్కరించేందుకు నేను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని తెలియజేశారు.

# వరుణుడి కటాక్షం లేదు.. ట్యాంకరే దిక్కయింది

**ఎండిపోతున్న మొలకలను కాపాడుకునేందుకు రైతుల ఆరాటం**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 21(జనం సాక్షి)**

తొలకరి పలకరింపుతో ఆశగా విత్తనాలు వేసిన రైతులకు నిరాశే ఎదురైంది. విత్తనం మొలకెత్తి మూడొంతులైనా.. వర్షాలు కురవకపోవడంతో ఆ పసిమొక్కలు ఇప్పుడే వాడిపోతున్నాయి. కళ్లముందే పంట ఎండిపోతుంటే తట్టుకోలేక, అన్నదాతలు భారీ ఖర్చవుతున్నా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి మొక్కలను బ్రతికించుకుంటున్నారు.సకాలంలో వర్షాలు కురవక, భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోతున్న మొక్కలు, పంటలను కాపాడుకోవడానికి రైతులు వాటర్ ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. పెట్టుబడిని, తమ కష్టాన్ని వృథా కానివ్వకుండా అదనపు ఖర్చు చేసి మరీ అన్నదాతలు చేస్తున్న ఈ ప్రయత్నాలు వారి అంకితభావాన్ని చాటుతున్నాయి.



**భగీరథ ప్రయత్నం**

చాలా ప్రాంతాల్లో బోర్ వెల్స్ ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నారుమడులు మరియు మొక్కలు ఎండిపోకుండా, అద్దెకు వాటర్ ట్యాంకర్లను తెప్పించి వాటి ద్వారా నీటిని అందిస్తున్నారు. వేసవి ఎండలకు మరియు వర్షాల ఆలస్యానికి ఒక్కో ట్యాంకర్ కు వేల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. ఇది రైతులపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. పెరుగుతున్న పెట్టుబడి భారంసాధారణంగానే విత్తనాలు, ఎరువుల ధరలు పెరిగి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఇప్పుడు వీటికి తోడు అదనంగా ప్రతి తడికి ట్యాంకర్ల అద్దె రూ. 1,000 నుండి రూ. 1,500 వరకు అవుతోంది. ఇది చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. బోర్లలో కూడా నీటి మట్టాలు పడిపోవడంతో ఈ ట్యాంకర్ల నీరే వారికి ఏకైక ప్రత్యామ్నాయంగా మారింది. వారంలోగా భారీ వర్షాలు కురవకపోతే తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సాగునీటి వనరుల నుండి తాత్కాలికంగా నీటిని విడుదల చేయాలని, అలాగే ఎండిపోయిన పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు.ముందస్తు వర్షాలను నమ్మి రైతులు పత్తి, మక్కజొన్న, సోయాబీన్ పంటలను సాగు చేశారు. మొలకలు వచ్చిన వారం రోజులకే వర్షాలు ఆగిపోవడం, ఎండల తీవ్రత పెరగడంతో భూమి నెర్రెలు బారుతోంది.ఖర్చుకు వెనకాడకుండా చేతికందిన పంట చేజారిపోవద్దనే ఆరాటంతో, ఎకరాకు వేల రూపాయలు వెచ్చించి ట్రాక్టర్ ట్యాంకర్లతో నీటిని తెప్పిస్తున్నారు.పైపుల ద్వారా, లేదా చేతులతో చెంబులు, బకెట్లతో ప్రతి మొక్క మొదట్లో నీరు పోస్తూ ప్రాణం పోస్తున్నారు.



**గద్వాల గడ్డపై గుండెకోత..**

జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ ఏడాది రుతుపవనాలు ముఖం చాటేయడంతో వర్షాల్లేక తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నాయి. ముందస్తుగా కురిసిన జల్లులకు ఆశపడి జిల్లాలోని గద్వాల, ధరూర్, మల్దకల్, గట్టు , కేటీదొడ్డి, ఐజ, వడ్డేపల్లి మండలాల్లో రైతులు పత్తి, మిరప, వేరుశనగ విత్తనాలు వేశారు. అయితే విత్తనం మొలకెత్తి మూడు ఆకులు వస్తున్న తరుణంలో వర్షాలు పూర్తిగా ఆగిపోయాయి. ఎండల తీవ్రత పెరగడంతో పొలాలు నెర్రెలు బారుతున్నాయి.టాంకర్ నీళ్లే ప్రాణాధారంగ వేలాది రూపాయల అదనపు భారంతో కళ్లముందే పసిమొలకలు ఎండిపోతుంటే తట్టుకోలేక, అన్నదాతలు ట్రాక్టర్ల ద్వారా వాటర్ ట్యాంకర్లను అద్దెకు తెచ్చుకుంటున్నారు. గద్వాల జిల్లాలోని అనేక గ్రామాల్లో ఇప్పుడు ఇదే దృశ్యం కనిపిస్తోంది.మొక్క మొక్కకూ నీరు బోర్లలో నీరు లేకపోవడంతో, బయట నుంచి ఒక్కో ట్యాంకర్ నీటిని రూ. 1,200 నుండి రూ. 1,500 వరకు కొనుగోలు చేస్తున్నారు. పైపుల ద్వారా లేదా బిందెలతో ప్రతి మొక్క మొదట్లో నీరు పోస్తూ పంటను కాపాడుకునేందుకు అల్లాడిపోతున్నారు. ఇప్పటికే విత్తనాలు, దుక్కుల కోసం ఎకరాకు రూ. 15,000 వరకు ఖర్చు చేశారు. ఇప్పుడు ట్యాంకర్ల నీటి కోసం అదనంగా రోజుకు వేల రూపాయలు అప్పులు చేయాల్సి వస్తోందని జిల్లా రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది.రైతుల పంటలు చేతికందుతాయో లేదో తెలియని పరిస్థితిలో గద్వాల జిల్లా రైతులు ఉన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జూరాల ప్రాజెక్ట్ లేదా నెట్టెంపాడు, ఆర్డీఎస్ కాలువల ద్వారా తక్షణమే సాగునీటిని విడుదల చేసి ఎండిపోతున్న ఆఖరి ఎకరా వరకు కాపాడాలని, అలాగే నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ప్రజా హామీలు అమలు చేయకపోతే తీవ్ర ఆందోళనలు

### మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**మక్తల్, జూన్ 21 (జనంసాక్షి) :** రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. మక్తల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతులు విద్యార్థులు నిరుద్యోగులు మరియు పేదల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన వ్యవసాయ చట్టాల కారణంగా వందలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని విమర్శించారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్‌లపై ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు అవగాహన రాహిత్యంతో కూడుకున్నవని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో రెసిడెన్షియల్ పాఠశాలల విస్తరణ ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఎకరాకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం రైతులకు తగిన మద్దతు అందించడం లేదన్నారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఇప్పటికీ అవసరమైన అనుమతులు రాలేదని మక్తల్ నుంచి నారాయణపేట వరకు నాలుగు లైన్ల రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేస్తానని హెచ్చరించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగితే పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో కొందరు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ ఆరోపించిన చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ పి నరసింహ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, అన్వర్ హుస్సేన్, అశోక్ గౌడ్, ఈశ్వర్ యాదవ్, జె సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సిద్ధికి కృషి చేయాలి

### తెలంగాణ ఉద్యమకారులు

**వనపర్తి రూరల్, జూన్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సిద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి పట్టణం పెబ్బేర్ రోడ్‌లో జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఉద్యమకారులు, ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీళ్లు నిధుల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి సాగించిన పోరాటం ఫలితంగా తెలంగాణ స్వరాష్ట్ర కళ సాకారం అయిందన్నారు. రాష్ట్రం ఏర్పడి 12,13 ఏళ్లయిన నీళ్లు నియామకాల విషయంలో అరెకొర అములు తప్ప ఆయన అనుకున్న లక్ష్యాలను చేరుకోలేదన్నారు. జయశంకర్ సార్ జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసి పోరాడిన గొప్ప వ్యక్తి అని, ఆంధ్ర పాలకులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఎన్ని నిర్బంధాలు విధించిన ఆయన ఉద్యమంలో వెను తిరగలేదన్నారు. తెలంగాణ ప్రజల్లో ఆయన రగిలించిన చైతన్యంతోనే మలిదశ ఉద్యమం విజయవంతమైందని ఆయన మహానుభావుడని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర , దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించిందని, అధికారంలోకి వచ్చేందుకు ఉద్యమకారులకు తగిన గౌరవం ఇస్తామని హామీ ఇచ్చినా మూడేళ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చలేదని, కమిటీల పేరుతో కాలయాపన జరుగుతోందని ఆరోపించారు. ఈ విషయంపై వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఉద్యమకారులను పారదర్శకంగా గుర్తించి వారికి తగిన గౌరవం, ఎదగటానికి సహకారం అందించాలన్నారు. ఇది కూడా జయశంకర్ సార్ ఆశయంలో ఒక భాగమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఖాదర్ పాషా, యాదగిరి, సత్యం సాగర్, రమేష్, లతీఫ్, యోగానంద రెడ్డి, తిరుపతయ్య యాదవ్, నిరంజన్ వలి, రాము, ఆనంద్ శర్మ, రామాంజనేయులు, బండలయ్య, గువ్వల చెన్నయ్య, చీర్ల జనార్ధన్, టప్ప మురళి, కిరణ్ కుమార్, షఫీ, గోపాలకృష్ణ, మురళి, రమేష్, రతన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు మోడీ వైపు చూస్తున్నాయి

### మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్



**వనపర్తి బ్యూరో జూన్21 (జనంసాక్షి)**

ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని అందుకు కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, భారతదేశ ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనే కారణమని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణా గార్డెన్స్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల విజయవంతమైన పాలన సందర్భంగా మేధావుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్. ప్రభాకర్ హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ చరిత్రలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన, జాతీయ భద్రత మరియు అంతర్జాతీయ ప్రతిష్ఠను పెంపొందించిన నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారని అన్నారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ,సాధారణ కుటుంబం నుంచి ఎదిగి దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ అవినీతి, ఆరోపణలకు, తావులేని పరిపాలన అందించిందని తెలిపారు. కరోనా మహమ్మారి, రష్యా--ఉక్రెయిన్ యుద్ధం వంటి క్లిష్ట పరిస్థితుల్లో భారత పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రదర్శించారని కొనియాడారు. కరోనా సంక్షోభ సమయంలో కోట్లాది భారత ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ చేసి పేద ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. చిన్న వ్యాపారులు, కార్మికులు, కూలీలు, వీధి వ్యాపారులు, రైతులు మరియు పేదల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. "ఒక దేశం -- ఒకే రేషన్ కార్డు" వంటి సంస్కరణల ద్వారా దేశంలోని ఏ ప్రాంతంలో ఉన్నా పేదలకు ఆహార భద్రత కల్పించబడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణ, రహదారులు, రైల్వేలు, గృహనిర్మాణం, తాగునీటి సదుపాయాలు మరియు డిజిటల్ సేవల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం మరియు చారిత్రక విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పడంలో ప్రధాని మోదీ విశేష కృషి చేస్తున్నారని అన్నారు.

అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, దేశ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు దుపల్లి నారాయణ గారు అధ్యక్షత వహించగా, కేతూరి బుడ్డన్న, జానంపేట లక్ష్మణ్, మున్నూరు రవీందర్, సూర్యనారాయణ మూర్తి, కృష్ణ, గంధం నాగరాజు, మురళీధర్ రెడ్డి, అనంతప్ప, లోకనాథ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బి. శ్రీశైలం, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, అనుజ్ఞా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కుమారస్వామి,26 వార్డ్ కౌన్సిలర్ విజయ్ గజరాజుల తిరుమలేష్, కొమ్ము శీను కవిత సరోజ నక్క మహేష్ అరవింద తదితరులు పాల్గొన్నారు. అలాగే మేధావులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ వర్గాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాగపురి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం

**చేర్యాల (జనంసాక్షి) జూన్ 20 :** చేర్యాల మండల పరిధిలోని నాగపురి ప్రాథమిక పాఠశాలలో వేద పండితులు సాగర్ చేతుల మీదుగా 1వ తరగతిలో నూతనంగా చేరిన 22 మంది విద్యార్థులకు శనివారం సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిన్నింటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఉచితంగా రెండు జతల దుస్తులు, విద్యార్థులకు అందిస్తున్నామని, విద్యార్థులను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్, ఉపాధ్యాయులు కొన్నే భవాని, బోకూరి బాల్ రెడ్డి, బొల్లం సంపత్, ఓరుగంటి శ్వేత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

